# తరుగు పేరుతో రైతులను దోపిడీ చేస్తున్న మిల్లర్లు

**మిల్లర్ల ఏకపక్ష నిర్ణయాలకు స్వస్తి పలకాలి.**
**తప్పు చేసిన మిల్లర్ల లైసెన్సులు రద్దు చేసి దోపిడీదారులపై క్రిమినల్ కేసులో నమోదు చేయాలి.**
**ఎంసిపిఐ (యు) జిల్లా నాయకుడు కొత్తకొండ రాజమౌళి డిమాండ్.**




వరంగల్ జిల్లా వుదయం ప్రతినిధి జులై 3. యాసంగి ధాన్యం లో తరుగు పేరుతో దోపిడీ చేస్తున్న మిల్లర్లపై క్రిమినల్ కేసులు నమోదుచేసి ప్రభుత్వాధికారులు ఇప్పటికైనా తనిఖీలు చేపట్టాలని ఎంసిపిఐ (యు) జిల్లా నాయకుడు కొత్తకొండ రాజమౌళి డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా నర్సంపేటలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం నిర్ణయించిన తరుగు 1.5 శాతం ఉండగా మిల్లర్లు మాత్రం దానిని మూడు నుండి ఐదు శాతం తరుగు పేరుతో క్వింటాల్ కి 3 నుండి 5 కిలోల వరి ధాన్యాన్ని తరుగు చేస్తూ రైతులను నిలువు దోపిడీ చేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మిల్లర్లు ఏకపక్షంగా నిర్ణయాలు తీసుకోవడం మూలంగా రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని మిల్లింగ్ కేంద్రాల వద్ద తనిఖీలు చేపట్టకపోవడం మూలంగా లక్షలాది రూపాయల విలువైన ధాన్యాన్ని రైతులు కోల్పోతున్నారన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు దాడులు చేసి మిల్లర్లపై చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వా నిఘా లేకపోవడం మూలంగా మిల్లర్ల అరాచకాలకు అడ్డు లేకుండా పోయిందన్నారు. కోత పెట్టిన ధాన్యాన్ని తిరిగి రైతులకు చెల్లించాలని డిమాండ్ చేశారు. తప్పు చేసిన మిల్లర్ల లైసెన్సులు రద్దు చేయాలన్నారు. ఇప్పటికైనా దోపిడి గురవుతున్న రైతాంగాన్ని ఆదుకోకపోతే రైతులను సమీకరించి ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు .ఈ సమావేశంలో పార్టీ డివిజన్ నాయకులు కలకోట్ల యాదగిరి, మార్త నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# భూ తగాదాల్లో సెటిల్‌మెంట్లు చేసేవారికి కౌన్సిలింగ్ ఇవ్వండి

**వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్**



హసన్ పర్తి జూన్3 (వుదయం ప్రతినిధి): భూతగాదాల కేసుల్లో మధ్యవర్తిత్వం వహిస్తూ సెటిల్‌మెంట్లకు పాల్పడుతూ ప్రజలను ఇబ్బందులకు గురిచేసే రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్ నిర్వహించాలని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ కేయూసి పోలీస్ స్టేషన్ అధికారులను అదేశించారు. వరంగల్ పోలీస్ కమిషనర్ బుధవారం కేయూసి పోలీస్ స్టేషన్ ను సందర్శించారు. ముందుగా పోలీస్ స్టేషన్‌కు చేరుకున్న పోలీస్ కమిషనర్‌కు సెంట్రల్ జోన్ డిసిపి దార కవిత, ఏసిపి నర్సింహరావు, ఇన్స్‌స్పెక్టర్ రవికుమార్ పుష్పాగుచ్చాలను అందజేసి స్వాగతం పలికారు. పోలీస్ కమిషనర్ ముందుగా స్టేషన్ పరిసరాలు, స్టోర్, కేసు ప్రాపర్టీ, గదులు, స్టేషన్ పరిధిలోని వివిధ కేసుల్లో స్వాధీనం చేసుకున్న వాహనాలు, బాలమిత్ర పోలీస్ స్టేషన్ క్రీడా ప్రాంగణాన్ని పోలీస్ కమిషనర్ పరిశీలించారు. అనంతరం పోలీస్ కమిషనర్ స్టేషన్ సంబంధించిన రికార్డులను, రౌడీ షీటర్లు, అనుమానితుల రికార్డులను పరిశీలిస్తూ, పోలీస్ స్టేషన్ పరిధిలో యాక్టివ్‌గా వున్న రౌడీ షీటర్లు, అనుమానితులు ఎవరు, ప్రస్తుతం వాళ్ళు ఎలావున్నారు, ఏం చేస్తున్నారు, మొదలైన వివరాలను పోలీస్ కమిషనర్ స్టేషన్ ఇన్స్‌స్పెక్టర్‌ను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ తగాదాల్లో తలదూర్చే రౌడీ షీటర్లతో పాటు బెదిరింపులకు పాల్పడే వారికి ప్రత్యేక కౌన్సిలింగ్ ఇవ్వాలని, రౌడీ షీటర్ల పట్ల సానుభూతి ధోరణి ప్రదర్శించవద్దని, యాక్టివ్‌గా వున్న రౌడీల పై దృష్టి పెట్టాలని, పోలీస్ స్టేషన్ పరిధిలో కమ్యూనిటీ పోలీసింగ్‌లో భాగంగా, ముఖ్యంగా స్థానికంగా వున్న సామాజిక రుగ్మతల పై అవగాహన కార్యక్రమాలను చేపట్టాలని, విద్యా సంస్థల్లో సైబర్ నేరాలు, మత్తు పదార్థాలు, ట్రాఫిక్ నిబంధనల పై ముమ్మరంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. స్టేషన్ ఎస్.ఐ లు అప్పగించిన సెక్టార్ పరిధిలో నేరాలను నియంత్రించడంతో పాటు, ముందస్తూ సమాచారాన్ని సేకరించాలని పోలీస్ కమిషనర్ తెలియజేసారు. ఈ కార్యక్రమములో సిఐ రవికుమార్, ఎస్.ఐలు నవీన్ కుమార్, కళ్యాణ్‌కుమర్, రాజమౌళి, సిబ్బంది పాల్గొన్నారు.

# అధైర్యపడవద్దు అండగా ఉంటాం

**మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్**



మహాదేవపూర్ జూన్ 03(వుదయం ప్రతినిధి) అధైర్యపడవద్దు అని తామంతా అండగా ఉంటామంటూ బుధవారం మహాదేవపూర్ మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు లింగంపల్లి శ్రీనివాసరావుకు మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ ధైర్యం చెప్పారు. మహదేవపూర్ మండలం పెద్దంపేట గ్రామంలో శ్రీనివాసరావుకు చెందిన పామాయిల్ తోటలో అగ్ని ప్రమాదం జరిగి తీవ్ర నష్టం వాటిల్లగా సమాచారం అందుకున్న మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ శైలజ దంపతులు సంఘటనా స్థలానికి చేరుకుని జరిగిన నష్టాన్ని పరిశీలించారు ఆయను పరామర్శించారు. మంటల్లో కాలిపోయిన ఫామ్ఆయిల్ తోటను చూసి ఛలించి పోయిన వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఏ నాయకుడైనా, కార్యకర్తకైనా కష్ట సమయంలో ఆదుకోవడంలో ముందుంటామని, బీఆర్ఎస్ పార్టీ ముందుంటుందని ఆయన ఈ సందర్భంగా శ్రీనివాసరావుకు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కేదారి గీత సుంకే మధుకర్, అలీమ్, నాగుల లక్ష్మారెడ్డి, తోపాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

# సర్పంచ్ అన్న కూతుర్లను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి.



ఖానాపురం, జూన్ 3 (వుదయం ప్రతినిధి):మండలంలోని మనుబోతులగడ్డ గ్రామ సర్పంచ్ ఆబోతు శ్రీలతఅశోక్ యాదవ్ అన్న జున్ను రాజుస్వప్న దంపతుల కుమార్తెల నూతన వస్త్ర అలంకరణకు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి హాజరై చిన్నారులు లాస్యశ్రీ, మనస్వినిలపై పుష్ప అక్షింతలు వేసి మాజీ ఎమ్మెల్యే పెద్ది ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కోఆర్డినేటర్ తక్కలపల్లి రవీందర్ రావు, మాజీ ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు, సర్పంచ్ల ఫోరం మండల ప్రధాన కార్యదర్శి దాసరి రమేష్, జిల్లా నాయకుడు వల్లెపు శ్రీనివాస్, సొసైటీ పిఐసి డైరెక్టర్ దేవినేని వేణుకృష్ణ, గ్రామ పార్టీ అధ్యక్షులు మచ్చిక అశోక్, బందారపు శ్రీనివాస్, తేజావత్ బాలునాయక్ నాయకులు వేజెల్ల కిషన్ రావు, ఎస్కే మౌలానా, మస్తాన్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ఇసుక క్వారీలో అక్రమ దోపిడీని అరికట్టాలి


**లారీ సంఘం మండల అధ్యక్షుడు ఓడేటి భరత్ రెడ్డి**



మహాదేవపూర్ జూన్ 03(వుదయం ప్రతినిధి) జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలంలోని ఇసుక క్వారీలలో అక్రమ లోడింగ్ ఛార్జీల దోపిడీని అరికట్టాలని మహాదేవపూర్ మండల లారీ సంఘం అధ్యక్షుడు ఓడేటి భరత్ రెడ్డి బుధవారం ప్రకటనలో పేర్కొన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని ఇసుక క్వారీలలో ఒక లారీకి లోడింగ్ ఛార్జీ పేరిట 2100, కాంట 200, జేసీబీ ఆపరేటర్‌కు 200 చొప్పున మొత్తం 2500 రూపాయలు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. దీంతో లారీ యజమానులు, డ్రైవర్లపై తీవ్ర ఆర్థిక భారం పడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. అక్రమంగా అధిక లోడింగ్ ఛార్జీలు వసూలు చేయడం పట్ల లారీ అసోసియేషన్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తోందని తెలిపారు. ఇసుక క్వారీ నిర్వాహకులు నిర్ణయించిన మొత్తాన్ని చెల్లించని లారీలను పక్కన పెట్టి లోడింగ్ చేయబోమని హెచ్చరిస్తుండటం అన్యాయమని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే పెరిగిన డీజిల్ ధరలు, టోల్ ఫీజులు, వాహన నిర్వహణ ఖర్చులతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న లారీ యజమానులపై ఇలాంటి అక్రమ వసూళు మరింత భారంగా మారుతున్నాయని తెలిపారు.

ఇప్పటికైనాసంబంధిత ప్రాజెక్ట్ ఆఫీసర్ తక్షణమే స్పందించి, క్వారీలలో అక్రమ లోడింగ్ ఛార్జీలు వసూలు చేస్తున్న వారిపై విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలని, లారీ యజమానులతోపాటు డ్రైవర్లకు న్యాయం జరిగేలా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేసారు

# గండ్ర జ్యోతి కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపుతూ కేటీఆర్ లేఖ

జయశంకర్ భూపాలపల్లి జూన్ 03(వుదయం జిల్లా ప్రతినిధి) వరంగల్ జిల్లా జడ్పీ మాజీ ఛైర్పర్సన్ జయశంకర్ భూపాలపల్లి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు గండ్ర జ్యోతి పుట్టిన రోజు సందర్భంగా బుధవారం తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎమ్మెల్యే కల్వకుంట్ల తారక రామారావు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలుపుతూ లేఖ రాశారు. బీఆర్ఎస్ పార్టీ బలోపేతానికి మీరు చేస్తున్న నిరంతర కృషి, పార్టీ పట్ల మీకున్న అంకితభావం ఎనలేనివి అని మీలాంటి నిబద్ధత కలిగిన నాయకుల అలుపెరగని శ్రమ వల్లే బిఆరెస్ పార్టీ ఇంత బలంగా ప్రజల గుండెల్లో పదిలంగా ఉందని ఈ పుట్టినరోజు మీ జీవితంలో మరింత ఆనందాన్ని, సరికొత్త ఉత్సాహాన్ని నింపాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ మీరు ఎల్లప్పుడూ ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని భవిష్యత్తులోనూ మీ సేవలు బిఆరెస్ పార్టీకి, ప్రజలకు మరింత విస్తృతంగా అందాలని ఆకాంక్షిస్తున్నాను అని కేటీఆర్ లేఖ ద్వారా పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా గండ్ర జ్యోతి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపిన కేటీఆర్ కు కృతజ్ఞతలు తెలిపారు.

# దుబ్బ శ్రీనివాస్ కుటుంబాన్ని పరామర్శించిన మాధవ్ శంకర్



వరంగల్ జిల్లా వుదయం ప్రతినిధి, జూలై 3.ఆర్యవైశ్య సంఘం వరంగల్ జిల్లా మహాసభ అధ్యక్షులు దుబ్బ శ్రీనివాస్ మాతృమూర్తి శ్రీమతి దుబ్బ వీరలక్ష్మి గత మే 23న అకాల మరణం చెందడంతో వారి కుటుంబ సభ్యులను ప్రముఖ సామాజిక సేవకులు సింగిరికొండ మాధవ్ శంకర్ గుప్తా, మల్యాల వినయ్ కుమార్ గుప్తా, దొడ్డ రవీందర్ గుప్తా శుక్రవారం పరామర్శించారు. ఈ సందర్భంగా వారు దుబ్బ శ్రీనివాస్ గుప్త, దుబ్బ వెంకటేశ్వర్లు గుప్త నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను కలిసి తమ ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. దుబ్బ వీరలక్ష్మి మరణం కుటుంబానికి తీరని లోటని పేర్కొంటూ, వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. అలాగే ఈ క్లిష్ట సమయంలో కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని, వారికి ఎల్లప్పుడూ తమ సహకారం ఉంటుందని భరోసా కల్పించారు. దుబ్బ వీరలక్ష్మి కుటుంబ, సామాజిక విలువలకు కట్టుబడి అందరి అభిమానాన్ని సంపాదించుకున్నారని వారు గుర్తు చేసుకున్నారు. ఆమె జ్ఞాపకాలు కుటుంబ సభ్యులతో పాటు సమాజంలో కూడా చిరస్థాయిగా నిలిచిపోతాయని పేర్కొన్నారు. ఈ పరామర్శ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, బంధువులు, ఆర్యవైశ్య సంఘానికి చెందిన పలువురు సభ్యులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ ఆస్పత్రులకూ నిబంధనలు వర్తిస్తాయి

**: డీఎంహెచ్ఓ డాక్టర్ ఏ. అప్పయ్య**
**'యువిన్', 'హెచ్ఎంఐఎస్' పోర్టల్‌లలో వివరాలు తప్పనిసరిగా నమోదు చేయాలి**



హనుమకొండ, జూన్ 03 (వుదయం ప్రతినిధి):ప్రభుత్వ ఆసుపత్రులతోపాటు జిల్లాలోని అన్ని ప్రైవేట్ ఆసుపత్రులు కూడా గర్భిణుల నమోదు, ప్రసవ వివరాలు, వ్యాధి నిరోధక టీకాల (బీసీజీ, ఓపీవీ, హెపటైటస్ బి) వివరాలను 'యువిన్' (ఖఔ×చీ) పోర్టల్‌లో తప్పకుండా నమోదు చేయాలని హనుమకొండ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఏ. అప్పయ్య ఆదేశించారు. జాతీయ ఆరోగ్య కార్యక్రమాలు, ఫామ్-ఎఫ్ స్కానింగ్ రిపోర్టులను కూడా సంబంధిత ఆన్‌లైన్ పోర్టల్‌లలోనే నమోదు చేయాలని స్పష్టం చేశారు. బుధవారం హనుమకొండ కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లాలోని ప్రైవేట్ ఆసుపత్రుల బర్త్ డెలివరీ పాయింట్ డేటా ఎంట్రీ ఆపరేటర్లకు 'ఖఔ×చీ', 'నవీ×ూ' ఆన్‌లైన్ పోర్టల్‌లపై ప్రత్యేక శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎంహెచ్ఓ మాట్లాడుతూ.. గర్భిణీ స్త్రీల వివరాల నమోదు ద్వారా వారి ఆరోగ్య పరిస్థితిని ఫాలోఅప్ చేయడం సులువవుతుందన్నారు. పిల్లలకు సకాలంలో టీకాలు అందించడానికి, భవిష్యత్ ఆరోగ్య ప్రణాళికల రూపకల్పనకు ఈ డేటా ఎంతో కీలకమని, ఏ రోజు వివరాలను ఆ రోజే పోర్టల్‌లో అప్‌డేట్ చేయాలని ఆదేశించారు. ఈ శిక్షణలో యువిన్ కోఆర్డినేటర్ జ్యోత్స్న, వ్యాక్సిన్ కోల్డ్ చైన్ మేనేజర్ శిరీష, డిస్ట్రిక్ట్ డేటా మేనేజర్ ప్రవీణ్ ఆన్‌లైన్ విధానంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ జ్ఞానేశ్వర్, మాతా శిశు సంక్షేమ ప్రోగ్రాం అధికారి డాక్టర్ రుబీనా అఫ్రోజ్,
ల గణాంక అధికారి జి. ప్రసన్నకుమార్, జిల్లా మాస్ మీడియా అధికారి వి. అశోక్ రెడ్డి, ప్రోగ్రాం మేనేజర్ స్వప్న తదితరులు పాల్గొని వివిధ అంశాలపై దిశానిర్దేశం చేశారు.

# ఆదివాసీలపై విషం చిమ్ముతున్న ప్రజాపాలన ప్రభుత్వం



భూపాలపల్లి జూన్ 03(వుదయం విలేకరి) ప్రజాపాలన ప్రభుత్వం ఆదివాసులపై విషం చిమ్మే విధంగా వ్యవహరిస్తుందని ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ జిల్లా నాయకుడు మాడే కుమార్ బుధవారం ఒక ప్రకటనలో ఆరోపించారు ఆదివాసీల హక్కుల పరిరక్షణ మరియు అస్తిత్వ సాధన కోసం పాకాల కొత్తగూడెంలో జూన్ 3న 'ఆదివాసీ పోరుకేక' బహిరంగ సభను నిర్వహిస్తున్నారని ఆదివాసులను సభకు వెళ్లకుండా జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ఆదివాసీ. ప్రజాప్రతినిధులను. తుడుందెబ్బ నాయకులను అక్రమంగా అరెస్ట్ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు దానిలో భాగంగా దమ్మూరు సర్పంచ్ రైనేని రాజబాపు,తుడుందెబ్బ నాయకులు మట్టి కిషోర్ ను అక్రమంగా అరెస్టు చేయడంపై ఆవేదన వ్యక్తం చేశారు అక్రమంగా ఎస్టీ జాబితాలో కొనసాగుతున్న వారి మాటలు నమ్ముతూ, ఆదివాసీలపై విషం చిమ్ముతున్న ప్రజాపాలన ప్రభుత్వ వైఖరిని తీవ్రంగా ఖండిస్తున్నాం అని తెలిపారు ఆదివాసీ ఉద్యమాలను అక్రమ అరెస్టులతో అణచివేతలతో ఆపలేరు అని ఇంకా రెట్టింపు ఉత్సాహంతో ఉద్యమాలు కొనసాగుతాయని తెలిపారు.

# కాకతీయ విశ్వవిద్యాలయంలో ఈ-ఆఫీస్ విధానానికి శ్రీకారం



హసన్ పర్తి జూన్3 (వుదయం ప్రతినిధి): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా కాకతీయ విశ్వవిద్యాలయంలో ఈ-ఆఫీస్ విధానాన్ని అమలు చేసేందుకు వైస్ ఛాన్సలర్ ఆచార్య కే. ప్రతాప్ రెడ్డి శ్రీకారం చుట్టారు. విశ్వ విద్యాలయంలోని వివిధ విభాగాల నుంచి వైస్ ఛాన్సలర్ కార్యాలయం వరకు అన్ని ఫైళ్లు, పత్రాలు, పరిపాలనా వ్యవహారాలను ఈ-ఆఫీస్ ద్వారా నిర్వహించే దిశగా జూన్ 2 వ తేది నుంచి చర్యలు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భాగంగా 2వ తేది (మంగళవారం) సాయంత్రం వైస్ ఛాన్సలర్ తొలిసారిగా ప్రయోగాత్మకంగా అడ్మినిస్ట్రేషన్ విభాగానికి చెందిన ఒక ఫైల్‌ను ఈ-ఆఫీస్ ద్వారా పరిశీలించి ఆమోదించారు. అలాగే సంబంధిత కార్యాచరణను వెంటనే చేపట్టాలని రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రంను ఆదేశించారు. ఈ సందర్భంగా విశ్వవిద్యాలయ ఈ-ఆఫీస్ నోడల్ ఆఫీసర్ శ్రీధర్ పంజాల, ఈ-ఆఫీస్ విధానంలో ఫైళ్ల కదలిక, వివిధ దశలు, ఉద్యోగుల బాధ్యతలు, నిర్ణయాల ప్రక్రియ, సంబంధించిన అంశాలను వైస్ ఛాన్సలర్‌కు వివరించారు. రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం మాట్లాడుతూ, ఈ-ఆఫీస్ వ్యవస్థ అమలుకు సంబంధించి ఉద్యోగులకు అవసరమైన శిక్షణ అందించి వారిని సమాయత్తం చేస్తామని తెలిపారు. ఈ విధానం ద్వారా పనుల వేగం పెరగడంతో పాటు పారదర్శకత, జవాబుదారీతనం మరింత బలోపేతం అవుతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఈ-ఆఫీస్ అసిస్టెంట్ నోడల్ ఆఫీసర్ ప్రవీణ్ కుమార్ దామెర తో పాటు పలువురు ఉద్యోగులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలోనే విద్యార్థులకు మెరుగైన విద్య బోధన

**మండల అభివృద్ధి అధికారి వనపర్తి అద్వైత.**



ఖానాపురం, జూన్ 3 (వుదయం ప్రతినిధి):ప్రభుత్వ పాఠశాలలోనే విద్యార్థులకు మెరుగైన విద్యను క్వాలిఫైడ్ అయిన టీచర్లు బోధిస్తున్నారని విద్యార్థుల తల్లిదండ్రులకు మండల అభివృద్ధి అధికారి వనపర్తి అద్వైత తెలిపారు. మండలంలోని కొత్తూరు గ్రామపంచాయతీ పరిధిలోని ప్రజా పాలన ప్రగతి నివేదిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా గ్రామసభను గ్రామ సర్పంచ్ జాటోత్ వినోద్ కుమార్ అధ్యక్షతన మన ఊరు మనబడి కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి ముఖ్యఅతిథిగా ఎంపీడీవో పాల్గొని మాట్లాడుతూ మన గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థుల చదువు కోసం ప్రభుత్వరంగ అన్ని రకాల వసతులు ఏర్పాటు చేశామని విద్యార్థుల తల్లిదండ్రులకు తెలుపుతూ, ప్రభుత్వ పాఠశాలలోని మెరుగైన విద్యను విద్యార్థులకు ఉపాధ్యాయులు బోధిస్తున్నారని తెలుపుతూ విద్యార్థులకు ఉచితంగా పాఠ్యపుస్తకాలు నోట్ బుక్స్ బట్టలు ఉదయం అల్పాహారం మధ్యాహ్నం భోజనము పెడుతున్నట్లు విద్యార్థుల తల్లిదండ్రులకు తెలుపుతూ, ఇట్టి అవకాశాన్ని విద్యార్థుల తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోని విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి మెరుగైన విద్యను ఉచితంగా పొందే విధంగా విద్యార్థుల తల్లిదండ్రులు ప్రత్యేక చొరవ తీసుకోవాలని ఎంపీడీవో తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ సునీల్ కుమార్ రాజ్, కార్యదర్శి రంజిత్, ఉప సర్పంచ్ ఆరె సంపత్ కుమార్, ప్రధానోపాధ్యాయులు శ్రీధర్ స్వామి, శిరీష, ఉపాధ్యాయ బృందం, వార్డు సభ్యులు, జాటోత్ బాలు, మద్దూరి ఐలయ్య, జెరిపోతుల అజయ్, దుడ్డు కళ్యాణి, జాటోతు రాధా, అంగన్వాడి టీచర్ సంపూర్ణ, ఆయా మమత, ఆశా కార్యకర్త సుమలత, కరోబార్ కాసు యాకయ్య, ఫీల్డ్ అసిస్టెంట్ కిషన్, విద్యార్థుల తల్లిదండ్రులు గ్రామస్తులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# భూ తగాదాల్లో సెటిల్‌మెంట్లు చేసేవారికి "కౌన్సిలింగ్"

**పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్**



వరంగల్ క్రైం, జూన్ 03 (వుదయం ప్రతినిధి) : భూతగాదాల కేసుల్లో మధ్యవర్తిత్వ వహిస్తూ సెటిల్‌మెంట్లకు పాల్పడుతూ ప్రజలను ఇబ్బందులకు గురిచేసే రౌడీ షీటర్లకు "కౌన్సిలింగ్" నిర్వహించాలని వరంగల్ పోలీస్ కమిషనర్ స్టేషన్ అధికారులను అదేశించారు. వరంగల్ పోలీస్ కమిషనర్ బుధవారం కెయూసి పోలీస్ స్టేషన్ సందర్శించారు. ఈ ఉదయం పోలీస్ స్టేషన్‌కు చేరుకున్న పోలీస్ కమిషనర్‌కు సెంట్రల్ జోన్ డిసిపి దార కవిత, ఏసిపి నర్సింహరావు, ఇన్స్‌స్పెక్టర్ రవికుమార్ పుష్పాగుచ్చాలను అందజేసి స్వాగతం పలికాలికారు. పోలీస్ కమిషనర్ ముందుగా స్టేషన్ పరిసరాలు, స్టోర్, కేసు ప్రాపర్టీగదులు, స్టేషన్ పరిధిలోని వివిధ కేసుల్లో స్వాధీనం చేసుకున్న వాహనాలు, బాలమిత్ర పోలీస్ స్టేషన్ క్రీడా ప్రాంగణాన్ని పోలీస్ కమిషనర్ పరిశీలించారు. అనంతరం పోలీస్ కమిషనర్ స్టేషన్ సంబంధించిన రికార్డులను, రౌడీ షీటర్లు, అనుమానితుల రికార్డులను పరిశీలిస్తూ, పోలీస్ స్టేషన్ పరిధిలో యాక్టివ్‌గా వున్న రౌడీ షీటర్లు, అనుమానితులు ఎవరు, ప్రస్తుతం వాళ్ళు ఎలావున్నారు..ఏం చేస్తున్నారు మొదలైన వివరాలను పోలీస్ కమిషనర్ స్టేషన్ ఇన్స్‌స్పెక్టర్‌ను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ తగాదాల్లో తలదూర్చే రౌడీ షీటర్లతో పాటు బెదిరింపులకు పాల్పడే వారికి ప్రత్యేక "కౌన్సిలింగ్" ఇవ్వాలని, రౌడీ షీటర్లపట్ల సానుభూతి ధోరణి ప్రదర్శించవద్దని, యాక్టివ్‌గా వున్న రౌడీపై నజర్ పెట్టాలని, పోలీస్ స్టేషన్ పరిధిలో కమ్యూనిటీ పోలీసింగ్‌లో భాగంగా,ముఖ్యంగా స్థానికంగా వున్న సామాజిక రుగ్మతలపై అవగాహన కార్యక్రమాలను చేపట్టాలని, విద్యా సంస్థల్లో సైబర్ నేరాలు, మత్తు పదార్థాలు, ట్రాఫిక్ నిబంధనలపై ముమ్మరంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, స్టేషన్ ఎస్.ఐలు అప్పగించిన సెక్టార్ పరిధిలో నేరాల నియంత్రించడంతో పాటు, ముందస్తూ సమాచారాన్ని సేకరించాలని పోలీస్ కమిషనర్ తెలియజేసారు. ఈ కార్యక్రమములో ఎస్.ఐలు నవీన్ కుమార్, కళ్యాణ్‌కుమర్, రాజమౌళి పాల్గొన్నారు.

